క్లుప్తంగా

ఆక్రమణ తొలగింపు



రహదారిపై గ్రావెల్ వేయిస్తున్న పోలీసులు

సరుబుజ్జిలి: అలికాం–బత్తిలి ఆర్అండ్‌బీ రహదారిలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమీపంలో రియల్ వ్యాపారులు రహదారి ఆక్రమణ చేపట్టారు. దీంతో వర్షం నీరు నిల్వ చేరి రహదారి మొత్తం పాడైంది. ఎస్సై కూటికుప్పల కృష్ణ ప్రసాద్ బుధవారం తన సిబ్బందిని పర్యవేక్షణగా పెట్టి ఆక్రమణలు తొలగించి, రహదారిని బాగు చేశారు. పోలీసులకు పలువురు అభినందనలు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ శృతి

పొందూరు: దీపావళి టపాసుల విక్రయదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే అనుమతులు రద్దు చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం డీఎస్పీ వై.శృతి హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో రికార్డులను తనిఖీ చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలని సూచించారు. దీపావళి సమీపించడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించాలని సీఐ పైడయ్య, ఎస్ఐ లక్ష్మణరావులకు ఆదేశించారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



సరస్వతిదేవి విగ్రహావిష్కరిస్తున్న కృష్ణవేణి, తదితరులు

సరుబుజ్జిలి: మండలంలోని చినకాగితాపల్లి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని ఆమదాలవలస వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ బెవర కృష్ణవేణి బుధవారం ఆవిష్కరించారు. విగ్రహాన్ని పాతపాడు గ్రామానికి చెందిన టంకాల గరికినాయుడు, టంకాల వెంకటరమణ, సాయిరాజు, మణికంఠ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస రూరల్: ఆర్థిక అక్షరాస్యతతో కుటుంబం అభివృద్ధి బాటలో నడుస్తుందని యూనియన్ బ్యాంక్ సీఎఫ్ఎల్ ఫీల్డ్ ఇన్‌చార్జి చిగురుపల్లి వెంకటేష్ అన్నారు. మండలంలో శ్రీనివాసాచార్యులపేట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కుటుంబంలో ఉన్న సభ్యులు పొదుపు చేయడం వల్ల భవిష్యత్‌లో అవసరాలకు ఆసరాగా నిలుస్తుందని వెంకటేష్ తెలిపారు. పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకుంటే, అనవసర ఖర్చులు తగ్గి కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. బ్యాంకుల్లో ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏటీఎం కార్డు వినియోగాలు, డిజిటల్ మోసాల గురించి వివరించారు. సీసీ సుభద్ర, వీఓఏ సుశీల, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలు పూర్తిచేయాలి



కేశవలసలో సచివాలయ భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎస్ఈ

సారవకోట: గ్రామాల్లో ప్రభుత్వ భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈ బి.ఎస్.ఎన్.మూర్తి సూచించారు. మండలంలోని కేశవలస, అలుదు, కిన్నెరవాడ, బుడితి గ్రామాల్లో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేసి సంబంధిత శాఖల సిబ్బందికి అప్పగించాలన్నారు. డీఈఈ సత్యనాయుడు, కేశవలస సర్పంచ్ సింహాచలం, వైఎస్సార్‌సీపీ నాయకుడు రావాడ భాస్కరరావు పాల్గొన్నారు.

రూ.45 వేల ఆర్థికసాయం

బూర్జ: మండలంలోని ఓ.వీ పేట హైస్కూల్‌లో 2004–05లో 10వ తరగతి చదువుకున్న తుమరాడ సంతోష్‌కుమార్ ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబానికి తోటి స్నేహితులు (2004–05 బ్యాచ్ విద్యార్థులు) రూ.45 వేలను బుధవారం అందజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నరసన్నపేట: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మెళియాపుట్టి: మురికింటిభద్రలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- నరసన్నపేట, పాతపట్నం ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

నరసన్నపేట: అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని జమ్ము గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణదాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చుతున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఆయా కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటికీ రూ.లక్షల్లో ప్రయోజనం కల్పిస్తున్నారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగనను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింత రామారావు, జమ్ము సర్పంచ్ వాన గోవిందరావు, సొసైటీ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, పార్టీ నాయకులు రాజాపు అప్పన్న, ముద్దాడ బాలభూపాలనాయుడు, లుకలాపు రవి, రావాడ రామారావు, రువ్వ వాసు, వాకముళ్ల చక్రదర్, బొబ్బాది ఈశ్వరరావు, కింజరాపు నారాయణరావు, సతివాడ రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు శివరాంపురంలో..

జమ్ము సచివాలయ పరిధిలోని శివరాంపురం, పొన్నాడపేట, రావాడపేటలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సర్పంచ్ వాన గోవిందరావు బుధవారం తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన..

మెళియాపుట్టి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మర్రిపాడు–కె సచివాలయం పరిధిలోని మురుకింటిభద్ర, సవర మురికింటిభద్ర, జర్రిభద్ర, రాయిగుడ్డి, మర్రిపాడు–కె, చొంపాపురం తదితర గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నవరత్నాలను వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలు మాట్లాడుతూ.. వారికి వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, పింఛన్ కానుక, ఇంటి స్థలం, అమ్మ ఒడి పథకాలు అందాయని ఆనందంగా ఉందన్నారు. జగనన్న పాలనలో కష్టాలు మర్చిపోయామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఇంతమేలు జరగలేదన్నారు. మళ్లీ, మళ్లీ జగనన్నే మాకు కావాలని, రెడ్డి శాంతి ఎమ్మెల్యేగా మాకు తోడుండాలని వృద్ధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, సర్పంచ్ పైలదివ్య, ఉప సర్పంచ్ లొడగల నాగమణి, అలికాన మాధవరావు, అలికాన జయసుధ మండల నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, పల్లి యోగి, కె.శశిభూషణరావు, దువ్వాడ బాలరాజు ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, మండల వ్యవసాయశాఖ అధికారి ధానక ర్లుడు, పలువురు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

శరవేగంగా రైల్వే ట్రాక్ పనులు



యంత్రాలతో ట్రాక్ పనులు చేస్తున్న దృశ్యం

పాతపట్నం: మండలంలోని బొమ్మిక సమీపంలో ఉన్న రైల్వే గేటు వద్ద ట్రాక్ పనులు రైల్వే ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో యంత్రాలతో బుధవారం యుద్ధప్రతిపాదికన చేపట్టారు. ఉదయం 6 గంటలకే బడ్డుమర్రి, పాతపట్నం ఆర్అండ్‌బీ రహదారిలో ఉన్న రైల్వే గేటును పూర్తిస్థాయిలో మూసివేశారు. ట్రాక్ పనులు పూర్తయిన వెంటనే గేటు తీశారు. పనులు చేపట్టడంతో అంపూరం, బడ్డుమర్రి మీదుగా తెంబూరుకు వాహనాలను మళ్లించారు. ముందుగానే ట్రాఫిక్‌కు అంతారాయం ఉంటుందని రైల్వే అధికారులు తెలియజేయడంతో వాహనదారులు ఇటువైపు రాలేదు. గత 20 రోజులుగా పర్లాకిమిడి–తెంబూరు మధ్య రైల్వే ట్రాక్ పనులు వేగవంతంగా చేస్తున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

హిరమండలం: గ్రామాల్లోని రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరమని డీసీసీబీ హిరమండలం శాఖ మేనేజర్ ఎ.శివప్రసాద్ అన్నారు. బుధవారం హిరమండలంలోని పెద్దకోరాడలో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఫోన్లకు రకరాల స్కీమ్‌లు, ఆఫర్ల పేర్లతో మెసేజ్‌లు, కాల్స్ వస్తుంటాయని, వాటిపై అప్రమత్తత అవసరమన్నారు. బ్యాంకు ఖాతా, ఆధార్, పిన్ కోడ్, ఓటీపీలు తదితర వివరాలను ఎవరికి తెలియజేయవద్దన్నారు. బ్యాంకు సేవలను వివరించారు. రుణాలు, వడ్డీరేట్లు, బీమా వంటి పథకాలను వివరించారు.

బస్సు యాత్ర విజయవంతం

- నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస పట్టణంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసినందుకు నియోజకవర్గ ప్రజలకు దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గం నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, పీఏసీఎస్ అధ్యక్షులు, మండల కన్వీనర్లు, బూత్ లెవెల్ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నందున గ్రామాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బస్సు యాత్రలో పాల్గొనడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మెట్ట ఆనందరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, మామిడి గురుగుబెల్లి ప్రభాకరరావు, అత్తులూరి రవికాంత్, మామిడి ప్రభాకరరావు ఉన్నారు.

రీసర్వే వేగవంతం చేయాలి



మూసివేసిన కల్వర్టును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నూరల్ కుమార్

కొత్తూరు: భూములు రీసర్వే వేగవతం చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కుమార్ స్థానిక తహసీల్దార్ చక్రవర్తికి ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం భూముల రీ సర్వేపై సబ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇంతవరకు ఆలస్యంగా ఉన్న కర్లెమ్మతోపాటు పలు రెవెన్యూ గ్రామాల రీసర్వేపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రీ సర్వే విషయంలో సర్వేయర్లు అలసత్వం వహించవద్దన్నారు. రీ సర్వే పూర్తి అయ్యేలా తహసీల్దార్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

మురుగునీటి సమస్య పరిశీలన..

కొత్తూరులోని ఏబీ రోడ్డులో మూసివేసిన కల్వర్టును సబ్ కలెక్టర్‌కు పరిశీలించారు. మురుగు నీరు వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఐ గిరీష్ కుమార్, వీఆర్వో రాము, పంచాయతీ కార్యదర్శి బట్టు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



మధుసూదనరావును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పొందూరు: హర్యాణ రాష్ట్రంలో జరగనున్న జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు తాడివలస ఉన్నత పాఠశాల విద్యార్థి సంపతిరావు మధుసూదనరావు ఎంపికయ్యాడని హెచ్ఎం బల్ల కంటయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు దవళ పెంటయ్య బుధవారం తెలిపారు. ఒంగోలులో రాష్ట్ర స్థాయిలో ఈ నెల 4, 5, 6వ తేదీల్లో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో రజితం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. మధుసూదనరావును ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

విద్య, క్రీడల్లో రాణించాలి



హిరమండలం: ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓలు

హిరమండలం: విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓలు కె.రాంబాబు, టి.షన్ముఖరావు అన్నారు. మండలంలోని కల్లట కార్మెల్ ప్రైవేట్ పాఠశాలలో మండల స్థాయి గ్రిగ్స్ పోటీలు (కబడ్డీ, ఖోఖో, వాలీబాల్) బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి బాల, బాలికలు జూనియర్, సీనియర్ జట్లుగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చాటిన బాల, బాలికల జట్లను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తాచాటిన కరవంజ మోడల్ స్కూల్ విద్యార్థులు..

జలుమూరు: మండల స్థాయి గ్రిగ్స్ పోటీల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో కబడ్డీ, వాలీ బాల్, ఖోఖోలో కరవంజ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ డి.గణేష్ పట్నాయక్ బుధవారం అభినందించారు. బాలికల జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మండలం మొత్తం 12 బహుమతులకు.. ఏడు కవరంజ మోడల్ స్కూల్ విద్యార్థులు దక్కించుకున్నారు. సర్పంచ్ జుత్త నేతాజీ అభినందనలు తెలిపారు.

ముగిసిన క్రీడా పోటీలు

సరుబుజ్జిలి: రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత రెండు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి బాల, బాలికల క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో విజేతలైన వారికి ఎంఈఓ డి.బాలరాజు, పాఠశాల హెచ్ఎం కె.రామకృష్ణారావు బహుమతులు అందించారు. పీడీలు అప్పయ్య, రమణదొర, ప్రసాద్, జోగమ్మ, ముఖలింగం పాల్గొన్నారు.



జలుమూరు: విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు



సరుబుజ్జిలి: బహుమతులు అందజేస్తున్న దృశ్యం

క్రీడా పరికరాల పంపిణీ



క్రీడా పరికరాల కిట్లు అందజేస్తున్న ఎంఈఓలు

నరసన్నపేట: మండలంలోని 83 ప్రభుత్వ స్కూళ్లకు క్రీడా పరికరాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంఈఓలు శాంతారావు, దాలినాయుడులు తెలిపారు. ఈ మేరకు వీటిని ఆయా స్కూళ్లకు బుధవారం పంపిణీ చేశారు. క్రీడా పరికరాలు మూడు కేటగిరీలుగా విభజించి ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. హైస్కూల్, యూపీ స్కూల్, ప్రైమరీ స్కూల్‌గా విభజించి పరికరాలు పంపిణీ చేసినట్లు వివరించారు.

వంట పాత్రల అందజేత



వంట పాత్రలు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: మండలంలోని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం సరఫరా చేసిన వంట పాత్రలను నరసన్నపేట పంచాయతీ వార్డు సభ్యులు బుధవారం అందజేశారు. హెచ్ఎం వకులాదేవి, వార్డు సభ్యులు ఇప్పిలి నీలం, సీర లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ మహిళలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల గుర్తింపు

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో వలసల నివారణ కోసం ఉపాధి హామీ పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. మండలంలో కట్యాచార్యులపేట గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు గుర్తించేందుకు బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామానికి అవసరమైన పనులను చేపట్టడానికి అందరూ ఆమోదం తెలపాలని సర్పంచ్ అన్నారు. వచ్చే ఏడాదికి గుర్తించిన పనులు గ్రామానికి ఉపయోగకరంగా ఉండేలా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీలో ఉన్న చెరువులు, చెక్‌డ్యామ్‌లు, చప్టాలు, పిల్ల కాలువల్లో పనులు చేయాలని తీర్మానించారు. ఉపాధి సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

హిరమండలం: మండల స్థాయి గణిత పోటీ పరీక్షల్లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం టి.కేశవరావు బుధవారం అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన గణిత పోటీల్లో పదో తరగతి నుంచి బి.మణి, కె.ఉదయ్ కిరణ్, తొమ్మిదో తరగతి నుంచి మల్లాడ హాసిని, షర్మిల, పూజిత, సాయిచరణ్‌లు సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాల పరిశీలన

కొత్తూరు: జగనన్న కాలనీ లబ్ధిదారుల్లో ఆనందం నెలకొందని వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. మండలంలోని కర్లెమ్మ పంచాయతీలోని జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను బుధవారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలతోపాటు ఇళ్ల నిర్మాణానికి నిధులు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు. కాలనీలో బోరు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్ శాఖ అధికారులను కోరారు. సర్పంచ్ అప్పారావు, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ ఉన్నారు.

నేటినుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్'

- విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నాయకుల పిలుపు
- ప్రజల హృదయాల్లో వైఎస్సార్‌సీపీకి సుస్థిర స్థానం



హిరమండలం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఎంతో అవసరమని, సంక్షేమ సారథిగా అన్ని వర్గాలకు మేలు చేశారనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. అందుకే 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని, ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో బుధవారం మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, బూత్ కమిటీ మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వరించి, వారి మనోగతం ఎలా ఉందో తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో విన్నూత పథకాలను అమలు చేసి ప్రజలహృదయాల్లో వైఎస్సార్‌సీపీ సుస్థిర స్థానం సంపాదించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సర్పంచ్‌లు డి.సుందరమ్మ, ఎం.చిన్నయ్య, వి.చిరంజీవులు, ఎందవ ప్రసాద్, పి.నీలిమోహన్‌రావు, వెలమల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

పొందూరు సచివాలయం–1లో..

పొందూరు: స్థానిక సచివాలయం–1 పరిధిలో గురువారం సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నామని, స్పీకర్ తమ్మినేని సీతారాం హాజరుకానున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాయలంలో గ్రామ వలంటీర్లతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సచివాలయం–1 పరిధిలో ఉన్న 1251 గృహాలకు వలంటీర్లు వెళ్లి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. సచివాలయం–1 వద్ద మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగిడి లక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బాడాన కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

సరుబుజ్జిలి: ఈ నెల 9 నుంచి మండలంలో నిర్వహించనున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం విజయవంతం చేయాలి జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులతో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధికి సంబంధించిన చార్ట్‌లు సచివాలయం గోడలకు వేలాడదీయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ జీవీ శివానందమూర్తి, ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్, ఈఓపీఆర్డీ ఆనందరావు పాల్గొన్నారు.

సరుబుజ్జిలిలో..

సరుబుజ్జిలి మండలంలో ఈ నెల 9 నుంచి 23 వరకు గ్రామ సచివాలయాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నామని మండల సచివాలయాల కో ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ బుధవారం ప్రకటనలో వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా 9 న సరుబుజ్జిలి, 10 పెద్ద సవళాపురం, 14 సింధువాడ, 15 మతలబుపేట, 16 చిగురువలస, 17 చినకాగితాపల్లి, 20 పాలవలస, 21 రొట్టవలస, 22 కొండవలస, 23 కొత్తకోట గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

కణుగులవలసలో..

ఆమదాలవలస రూరల్: మండలంలో మొదటి విడతగా 10 గ్రామ సచివాలయాల పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ డి.గోవిందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న కణుగులవలస, 10న గాజులకొల్లివలస, 14న టి.జొన్నవలస, 15న సైలాడ, 16న కొర్లకోట, 17న చీమలవలస, 20న కట్యాచార్యులపేట, 21న నిమ్మతొర్లాడ, 22న తొగరాం, 23న కలివరం గ్రామ సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

శ్రీముఖలింగంలో పల్లెనిద్ర

జలుమూరు: మండలంలోని శ్రీముఖలింగం గ్రామ సచివాలయంలో గురువారం ఉదయం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యాక్రమాన్ని ఎమ్మెల్యే కృష్ణదాస్ ప్రారంభించనున్నారని ఎంపీపీ వాన గోపి బుధవారం తెలిపారు. సాయంత్రం మూడు గంటలు నుంచి పల్లెనిద్ర కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయుకులు, జేఎస్‌సీ కన్వీనర్లు హాజరుకావాలని కోరారు.

విజయవంతం చేయాలి..

పాతపట్నం: పాతపట్నం–1 గ్రామ సచివాలయం వద్ద గురువారం ఉదయం పది గంటల నుంచి నిర్వహించనున్న 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొంటారని మండల సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం బుధవారం తెలిపారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాలపై డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తారన్నారు. పాతపట్నం బ్రాహ్మణవీధి కూడలిలోని కేఎస్ఎం ప్లాజాలో సాయంత్రం మూడు గంటలకు సమావేశం ఉంటుందన్నారు. నాయకులు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

పాతపట్నంలో..

పాతపట్నం మండలంలోని ఈ నెల 9 నుంచి 23వ తేదీ వరకు గ్రామ సచివాలయాల వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించనున్నామని ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్ బుధవారం తెలిపారు. 9న పాతపట్నం–1, 10న పాతపట్నం–3, 14న కొరసవాడ, 15న కాగువాడ, 16న తిడ్డిమి, 17న చంగుడి, 20న బూరగాం, 21న పెద్దలోగిడి, 22న గంగువాడ, 23న తెంబూరులో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

పెద్దకోటలో..

ఎల్.ఎన్.పేట: ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం పెద్దకోట–1 (లక్ష్మీనర్సుపేట) గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.